రాగం :

తాళం :

రచన : కలగ కృష్ణమోహన్

సంగీతం :

గానం : డి.వి. మోహన్ కృష్ణ

# 115. పలు మతాల భాషల

ప॥ పలు మతాల భాషల పరిమళాల కదంబం

పలు రీతుల సంగమం మా భారత కుటుంబం ॥పలు॥

చ॥1 ఉరికేటి నదులు మన జానపదులు

వికసించే తోటలు వినిపించే పాటలు

వేదఘోషలు బౌద్ధవాక్కులు

గుబాళించి పరచినవి విశ్వశాంతి బాటలు

మానవాళి వికాసమే భారతీయ తత్త్వం

పలురీతుల సంగమం మా భారత కుటుంబం ॥పలు॥

చ॥2 సకల కళారామమిదే మా నివాసము

అందరినీ ఆదరించు స్వర్గధామము

ఇలాతలముపై వెలసిన స్నేహ దీపము

సమత మమత రూపమే మా దేశము

జనహితమే మా జాతి చల్లని హృదయం

పలురీతుల సంగమం మా భారత కుటుంబం ॥పలు॥